తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శుక్రవారం, అక్టోబర్ 24, 2025 | సంపుటి-1 సంచిక-311 పేజీలు-13

The Largest Readers Local Digital Daily




# కల్లు బ్లాక్ దందాకు ఎక్సైజ్ సీఐ వత్తాసు!

- అక్రమ దందాకు ఆబ్కారీ అండాదండా
- బోర్పట్లలో అక్రమ కల్లు దుకాణం
- అక్రమార్కులకు అండగా సీఐ సాగర్‌రెడ్డి
- చెప్పినట్లు వినకుంటే సొసైటీ రద్దు చేస్తా
- సొసైటీ సభ్యులను బెదిరిస్తున్న సీఐ
- డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన సభ్యులు

2

అక్రమంగా కల్లు దుకాణం నడిపిస్తున్న వారిపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలి...కానీ ఇక్కడ అవేమీ జరగవు..అక్రమార్కులకు వంత పాడుతూ యథేచ్ఛగా బహిరంగంగానే కల్లు సొసైటీలకు విరుద్ధంగా కల్లు అమ్ముతున్నా చూసీచూడనట్లు వ్యవహరించడం సంగారెడ్డి జిల్లా జోగిపేట ఎక్సైజ్ అధికారులకు అలవాటుగా మారింది. కల్తీ కల్లుతో అక్రమార్కులు మద్యం ప్రియులను చంపుతుంటే...మరోవైపు అక్రమార్కుల మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ అధికారులు తూగుతున్నారు...తాము చెప్పినట్లుగా వ్యవహరించక పోతే సొసైటీనే రద్దు చేయిస్తానని అధికారులే బెదిరించడం చర్చనీయాంశంగా మారుతోంది...సొసైటీ ద్వారా లైసెన్సు పొందిన కల్లు వ్యాపారులకు ధీటుగా అక్రమంగా బ్లాక్ కల్లు దుకాణాన్ని నడిపిస్తున్నా జోగిపేట ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తూ తమపైనే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఏకంగా జోగిపేట ఎక్సైజ్ సీఐ సాగర్‌రెడ్డిపై ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆ శాఖ అభాసుపాలవుతోంది.

(రేపటి సంచికలో మరో కథనం)

(ప్రత్యేక ప్రతినిధి – సిరిన్యూస్)



# పేకాట పాపారాయుడు!

## దొరికితే దొంగ.. లేదంటే దొర

- పేకాటలో ఆరితేరిన ప్రభాకర్‌రెడ్డి
- రాజకీయ నాయకులతో పోలీసులపై ఒత్తిడి
- సోమవారం పేకాట ఆడుతూ పట్టుబడిన ప్రభాకర్‌రెడ్డి
- ప్రభాకర్‌రెడ్డితో పాటు ఆరుగురిపై కేసు నమోదు

3



# పేదోడి భూమిపై పెద్దల కన్ను!

## ముచ్చర్లలో ప్రభుత్వ అసైన్ భూములపై పాగా

- కోట్ల విలువైన భూములకు ఎసరు
- బరితెగింపుకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

3



# ఆక్రమణకు గురైన ఫుట్ పాత్ తొలగింపు



5

- ప్రమాదాలను నివారించేందుకు తగు చర్యలు
- చర్యలు తీసుకున్న గుమ్మడిదల మున్సిపల్ శాఖ అధికారులు
- ఫుట్ పాత్ అక్రమణ ప్రచురించిన సిరి దినపత్రిక
- ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తు చేసింది సిరి దినపత్రిక



సిరి ఎఫెక్ట్

# కల్తీ కల్లుపై ఉక్కుపాదం!

- కల్తీ కల్లు దుకాణాలపై ఎక్సైజ్ దాడులు
- పలు దుకాణాలలో తనిఖీ
- ఇద్దరిపై కేసు నమోదు



సిరి ఎఫెక్ట్

కల్తీ కల్లు విక్రయిస్తున్న కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. మెదక్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ డీటీఎఫ్ సిఐ గోపాల్ తెలిపారు. ఈనెల 22న సిరి దినపత్రికలో కల్తీ కల్లు.. ప్రాణాలకు చెల్లు అనే శీర్షికన ప్రచురించిన కథనానికి ఎక్సైజ్ అధికారులు స్పందించారు. ఈ మేరకు అల్లాదుర్గం మండలంలో కల్తీ కల్లు విక్రయిస్తున్న పెద్దాపూర్, ముస్లాపూర్, చిల్వర్, రాంపూర్, బైరాన్‌దిబ్బ కల్లు దుకాణాలపై చేసి తనిఖీ చేసినట్లు తెలిపారు. అలాగే పెద్దాపూర్, చిల్వర్ ఐబీ చౌరస్తా వద్ద అక్రమంగా కల్లు విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ గోపాల్ తెలిపారు. ఎవరైనా కల్తీ కల్లు విక్రయించినా, అక్రమ దుకాణాలు నడిపించినా, అక్రమంగా గంజాయి విక్రయించినా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఎస్.ఐ బాలయ్య, సిబ్బంది ఎల్లయ్య, హరి, నవీన్, షాహెద్ పాల్గొన్నారు.

- అల్లాదుర్గం, (సిరిన్యూస్)



# కల్లు బ్లాక్ దందాకు ఎక్సైజ్ సీఐ వత్తాసు!

- అక్రమ దందాకు అబ్కారీ అండాదండా
- బోర్పట్లలో అక్రమ కల్లు దుకాణం
- అక్రమార్కులకు అండగా సీఐ సాగర్‌రెడ్డి
- చెప్పినట్లు వినకుంటే సొసైటీ రద్దు చేస్తా
- సొసైటీ సభ్యులను బెదిరిస్తున్న సీఐ
- డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన సభ్యులు

**అక్రమంగా కల్లు దుకాణం నడిపిస్తున్న వారిపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలి...కానీ ఇక్కడ అవేమీ జరగవు..అక్రమార్కులకు వంత పాడుతూ యథేచ్ఛగా బహిరంగంగానే కల్లు సొసైటీలకు విరుద్ధంగా కల్లు అమ్ముతున్నా చూసీచూడనట్లు వ్యవహరించడం సంగారెడ్డి జిల్లా జోగిపేట ఎక్సైజ్ అధికారులకు అలవాటుగా మారింది. కల్తీ కల్లుతో అక్రమార్కులు మద్యం ప్రియులను చంపుతుంటే...మరోవైపు అక్రమార్కుల మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ అధికారులు తూగుతున్నారు...తాము చెప్పినట్లుగా వ్యవహరించక పోతే సొసైటీనే రద్దు చేయిస్తానని అధికారులే బెదిరించడం చర్చనీయాంశంగా మారుతోంది...సొసైటీ ద్వారా లైసెన్సు పొందిన కల్లు వ్యాపారులకు ధీటుగా అక్రమంగా బ్లాక్ కల్లు దుకాణాన్ని నడిపిస్తున్నా జోగిపేట ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తూ తమపైనే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఏకంగా జోగిపేట ఎక్సైజ్ సీఐ సాగర్‌రెడ్డిపై ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆ శాఖ అభాసుపాలవుతోంది...**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోరపట్ల గ్రామంలో బ్లాక్ కల్లు దుకాణం యథేచ్ఛగా కొనసాగుతోంది. అక్రమ కల్లు దుకాణానికి జోగిపేట ఎక్సైజ్ సీఐ సాగర్‌రెడ్డి వత్తాసు పలుకుతూ అసలైన కల్లు సొసైటీ సభ్యులకు అన్యాయం చేస్తున్నారని ఎక్సైజ్ డీసీకి ఫిర్యాదు చేశారు. బోర్పట్ల గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులైన మామిడి అంజాగౌడ్, మామిడి ప్రవీణ్ గౌడ్ అనే వ్యక్తులు కలిసి టీటీసీఎస్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా కల్లు దుకాణం నడిపిస్తున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేకంగా కల్లు దుకాణం నడిపిస్తున్న ఇద్దరు వ్యక్తులపై చర్యలు తీసుకొని వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. అయితే ఈ విషయమై జోగిపేట ఎక్సైజ్ సీఐ సాగర్‌రెడ్డికి ఫిర్యాదు చేసినా నామమాత్రపు చర్యలు తీసుకొని వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. అంతేగాకుండా తాను చెప్పిన వ్యక్తికి కల్లు వ్యాపారం అప్పగించాలని, లేనిపక్షంలో సొసైటీ మొత్తం రద్దు చేస్తానని బెదిరింపులకు దిగినట్లు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం బ్లాక్ కల్లు దుకాణం సీఐ అండదండలతో నడుస్తుందని ఆరోపించారు.

### సీజ్ చేయకుండా కాపాడుతున్న సీఐ

హత్నూర మండలం బోర్పట్ల గ్రామంలో బ్లాక్ కల్లు దుకాణంపై ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ సీఐ సాగర్‌రెడ్డి తాత్సారం చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. లైసెన్సు దుకాణదారులు తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకువస్తే తూతూ మంత్రంగా అక్రమ కల్లు దుకాణంపై దాడి చేసి కల్లు శాంపిల్స్ సేకరించారని, అంతేగాకుండా సక్రమంగా నడుస్తున్న తమ దుకాణాలపై కూడా శాంపిల్స్ సేకరించి కేసు నమోదు చేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇలావుండగా ఎలాంటి లైసెన్సు లేకుండా అక్రమంగా కల్లు దుకాణం నడిపిస్తున్న దుకాణాలపై అధికారులు దాడి చేసి దుకాణం సీజ్ చేయాల్సి ఉండగా ఎక్సైజ్ సీఐ సాగర్‌రెడ్డి కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనేది ప్రశ్నార్థకం. ఇవేమీ చేయకుండా కేవలం సదరు అక్రమ దుకాణంలో కల్లు శాంపిల్స్ సేకరించి, తామేదో న్యాయం చేస్తున్నామనే భావనతో లైసెన్సుదారుల దుకాణంలో సైతం శాంపిల్స్ సేకరించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కేవలం అక్రమార్కులను కాపాడే ప్రయత్నంలో భాగంగానే సీఐ సాగర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు.


### న్యాయం చేయమంటే సొసైటీ రద్దు చేస్తారా ?


హత్నూర మండలం బోర్పట్ల గ్రామంలో అక్రమ కల్లు దుకాణం నడిపిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు చేసిన దుకాణదారుల సొసైటీ రద్దు చేస్తానని ఎక్సైజ్ సీఐ సాగర్‌రెడ్డి బెదిరింపులకు గురి చేస్తున్నారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ప్రతీసారి ఫిర్యాదు చేయడానికి వెళ్తే తమపై నిర్లక్ష్యపు ధోరణిగా మాట్లాడుతున్నారని వాపోయారు. అంతేగాకుండా తానొక్కడినే పనిచేయడం లేదని, ఎన్ఫోర్స్‌మెంట్ టీంకు, డీటీఎఫ్‌కు ఫిర్యాదు చేయాలని చెబుతున్నట్లు తెలిపారు. కేవలం అక్రమ దుకాణదారులకు వత్తాసు పలుకుతూ తమకు అన్యాయం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు.


### ఆరోపణల్లో నిజం లేదు...
### సాగర్‌రెడ్డి, జోగిపేట ఎక్సైజ్ సీఐ


తనపై బోర్పట్ల కల్లు సొసైటీ అధ్యక్షుడు, సభ్యులు చేసిన ఆరోపణలో నిజం లేదు. ఫిర్యాదు అందిన తర్వాత చర్యలు తీసుకున్నాం. వైన్స్ టెండర్లలో బీజీగా ఉండడంతో కొంత జాప్యం జరిగింది.. అయినప్పటికీ బ్లాక్ కల్లు దుకాణంపై దాడి చేసి శాంపిల్స్ సేకరించాం. అయితే అక్కడ కొంతమంది లైసెన్సు దుకాణంలో సైతం కల్తీ కల్లు అమ్ముతున్నారని ఫిర్యాదు చేయడంతో వారందరితో కలిసి శాంపిల్స్ సేకరించాం. సొసైటీ సభ్యుల మధ్య విబేధాల వల్ల ఆరోపణలు చేస్తున్నారు. ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటున్నాం.

వెంటనే అక్రమ దుకాణంపై, జోగిపేట ఎక్సైజ్ సీఐ సాగర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బోర్పట్ల గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు సత్యాగౌడ్, సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.


To,
DC excise Sangareddy district,
Prohibition and Excise Department of Sangareddy









# పేకాట పాపారాయుడు!



- దొరికితే దొంగ...లేదంటే దొర
- పేకాటలో ఆరితేరిన ప్రభాకర్‌రెడ్డి
- రాజకీయ నాయకులతో పోలీసులపై ఒత్తిడి
- సోమవారం పేకాట ఆడుతూ పట్టుబడిన ప్రభాకర్‌రెడ్డి
- ప్రభాకర్‌రెడ్డితో పాటు ఆరుగురిపై కేసు నమోదు



(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) : అతనో పేకాట పాపారాయు డు... నిత్యం పేకాట ఆడుతూ..ఆడిస్తూ పోలీసులకే సవాల్‌గా మారాడు..రాజకీయ రంగు పులుముకొని పెద్దమనిషిగా చలామణి అవుతూ పేకాటను మూడు పువ్వులు, ఆరు కాయలుగా నడిపిస్తున్నాడు..చిక్కితే దొంగ..లేదంటే దొరలా వ్యవహరిస్తున్నాడు..పోలీసులు దాడి చేసి పట్టుకుంటే రాజకీయ పెద్దలకు ఫోన్లు చేసి మరీ బయటపడతాడు. కనీసం కేసులు కూడా నమోదు కావు..ఇతర గ్రామాల నుండి పేకాటరాయుళ్ళను పిలిపించి రోజుకో అడ్డా మారుస్తూ పేకాటను జోరుగా కొనసాగిస్తున్నారు..ఇతని ఆగడాలతో రాజకీయ నాయకులే కాదు పోలీసులు సైతం విసుగు చెందుతున్నట్లు సమాచారం...రాజకీయ నాయకుల ఒత్తిడితో పోలీసులు సైతం పేకాట పాపారాయుడికి వత్తాసు పలుకుతూ వదిలేయడం అలవాటుగా మారింది. ఇంతకూ ఈ పేకాట పాపారాయుడు ఎవరని అనుకుంటున్నారా ? సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సిరిపురం గ్రామానికి చెందిన బక్కారెడ్డిగారి ప్రభాకర్‌రెడ్డి...పేకాట ఆడడంలో, ఆడించడంలో ఆరితేరిన అతను ఇటీవల సిరిపురం గ్రామంలో పేకాట ఆడుతుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఎన్ని ఒత్తిళ్లు తీసుకొచ్చినా ఈసారి ఫలించలేదు. దీంతో ప్రభా కర్ రెడ్డితో పాటు మరో ఆరుగురిపై కేసు నమోదు చేశారు.

## రహస్య స్థావరాలు..

అక్రమ సంపాదనకు అలవాటు పడిన జూదం నిర్వాహకులు రహస్య ప్రాంతాల్లో స్థావరాలను ఏర్పాటు చేసుకొని జూదం ఆడిస్తుంటారు. ఇదే తరహాలో ప్రభాకర్‌రెడ్డి కూడా ముందు వరుసలో ఉన్నారు. ఇందుకు అధికారులకు నెలనెలా మామూళ్లు అందిస్తూ సమాచార వ్యవస్థను పటిష్ఠం చేసుకుంటున్నట్లు సమాచారం. ఒకసారి ఒక ప్రాంతంలో పేకాట నిర్వహిస్తే మరోసారి మరోచోట నిర్వహించడం అతనికి అలవాటని పలువురు చెబుతున్నారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలో పలుచోట్ల అడ్డాలను ఏర్పాటు చేసుకొని పేకాట జోరుగా నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## రాజకీయ నాయకుల అండతో...

హత్నూర మండలానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి పలుమార్లు పేకాట ఆడుతూ పట్టుబడినట్లు సమాచారం. అయినప్పటికీ అతనిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదు. ఇందుకు ప్రధాన కారణం తాను పట్టుబడినప్పుడల్లా జిల్లా, నియోజకవర్గానికి చెందిన రాజకీయ పెద్దలకు ఫోన్ చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తుంటారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కౌడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతూ ప్రభాకర్‌రెడ్డి దొరకగా ఎమ్మెల్యే స్థాయి నాయకునితో ఒత్తిడి తెప్పించి కేసు కాకుండా తప్పించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరోసారి హత్నూర మండలంలో పట్టుబడితే అప్పుడున్న ఎమ్మెల్యేతో ఒత్తిడి పెంచి కేసు కాకుండా చూసుకున్నారు. ప్రతిసారి ఇతనిది ఇదే తంతు కొనసాగుతుంది. ఎన్నిసార్లు దొరికినా తీరు మారడం లేదు. ఇతర గ్రామాల నుండి పిలిపించి అడ్డాలు మారుస్తూ తన ఆట మాత్రం కొనసాగిస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. మెదక్, కౌడిపల్లి, నర్సాపూర్, కొల్చారం ఎప్పటికప్పుడు అడ్డాలను మారుస్తూ పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు తెలిసింది. అయితే సోమవారం హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో దాడి చేయగా సిరిపురం గ్రామం వ్యవసాయ బోర్ దగ్గర పేకాట ఆడుతున్న ప్రభాకర్‌రెడ్డితో పాటు మరో ఆరుగురిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం ఎఫ్ఐఆర్ నంబర్ 208/2025 అండర్ సెక్షన్ 9(1) కింద కేసు నమోదు చేయడం జరిగింది. అయితే ఈసారి అతని ఎత్తు పారలేదు. అధికార పార్టీకి చెందిన నాయకులతో ఒత్తిడి పెంచి కేసు కాకుండా చేసే ప్రయత్నం చేసినా ఫలించలేదు. ఒత్తిడితో పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండా మధ్యలో నుంచి పంపించి వేసినప్పటికీ కేసు నమోదు చేశారు.

---

# పేదోడి భూమిపై పెద్దల కన్ను!


- ముచ్చర్లలో ప్రభుత్వ అసైన్ భూములపై పాగా
- కోట్ల విలువైన భూములకు ఎసరు
- బరితెగింపుకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

**హత్నూర, అక్టోబర్ 23 (సిరి న్యూస్):** గూడు లేని ఆ నిరుపేద కుటుంబానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సాగు కోసం కొంత భూమిని కేటాయించింది. ఇప్పుడు ఆ భూమిపై కొంతమంది పెద్దల కన్ను పడింది. ఆ భూమికోసం అమాయకులను ఆసరా చేసుకుని కోట్లు విలువ చేసే భూమిని కాజేయడానికి ప్లాన్ వేశారు. ఆ రైతు నుండి కోట్ల విలువ చేసే భూమిని కొనుగోలు చేశారు. అసైన్డ్ భూములే టార్గెట్ చేసి కొందరు రియల్ వ్యాపారులు, ప్రజాప్రతినిధులు ఈ దందాకు తెరదీసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## కోట్ల విలువైన భూమిలో అక్రమ కట్టడాలు..

సంగారెడ్డి జిల్లాలోని హత్నూర మండలం ముచ్చర్ల గ్రామ శివారులోని 98 సర్వే నెంబర్ లో భూమిని అప్పటి ప్రభుత్వం అసైన్ భూమి అనువంశికముగా వచ్చిన ఉట్ల బాలమణికి 98/74/2 నెంబర్ గా కేటాయించింది. అదే భూమిలో జీవనాధారంగా వ్యవసాయం చేసుకుంటూ సాగు చేసుకుంటూ బతకాలని కేటాయించారు. ఈ భూమి మల్కాపూర్ నుండి పటాన్ చెరువు వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉండడంతో ప్రస్తుతం ఎకర రెండు నుంచి మూడు కోట్ల వరకు మార్కెట్ ధర పలుకుతోంది. దీంతో కొద్దిరోజుల క్రితం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు చేతులు కలిపి కోట్ల రూపాయల విలువచేసే అసైన్ భూములను కైవసం చేసుకున్నారు. కాగా 98 సర్వే నెంబర్ లోని 20 గుంటల భూమిలో ఇప్పటికే కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రజా ప్రతినిధులు కలిసి బోరు వేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా తహసిల్దార్ కార్యాలయానికి 10 కిలో మీటర్లలోనే ఈ తతంగం జరుగుతున్నా ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం గమనార్హం. 98 సర్వే నంబర్‌లో ఉన్న మరి కొందరికి పాసు పుస్తకాలు ఉన్నా భూమి లేదు. ప్రభుత్వ అవసరాలకు అసైన్ భూములు లేకుండా పోతాయని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం పేదలకు ఇళ్ల స్థలాలు లేక కిరాయి ఇంట్లో ఉండి జీవనం కొనసాగిస్తున్నారు. మరి కొందరు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనా వారికి స్థలం లేక ఇల్లు నిర్మించుకోలేక పోతున్నారు. అక్రమార్కులకు మాత్రం కోట్ల విలువ చేసే భూములు సులభంగా అందుతున్నాయి. మండలంలోని అనేకచోట్ల అసైన్ భూముల మీద ప్రజా ప్రతినిధులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్ను పడిందంటే భూమి హస్తగతం కావాల్సిందే. పేదల కోసం ఇచ్చిన భూములు వారి అవసరాల కోసం వారి స్థితిగతులను చూసి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆ భూమిని కంచవేసి కోట్ల రూపాయలకు అమ్మేస్తున్న ఘటనలు మండలంలో కనిపిస్తున్నాయి. అసైన్ భూమి కొనుగోలు చేసినా, అమ్మినా చట్ట వ్యతిరేకమని తెలిసినా కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు మానడం లేదని మండలంలో జోరుగా చర్చ జరుగుతున్నది. అమాయకులను ఆసరా చేసుకొని ఈ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థానిక ప్రజాప్రతినిధులను కలుపుకొని ఈ దందాలకు ఎగపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అయితే ఈ విషయమై తహసిల్దార్ వివరణ కోరగా సర్వేయర్, ఆర్ఐని సంఘటన స్థలానికి పంపించి పరిశీలించామని, నిర్మిస్తున్న పనులను ఆపివేశామని, సర్వే చేసి అసైన్ ల్యాండ్, అలౌట్ మెంట్ ల్యాండ్ గుర్తిస్తామని తెలిపారు.





# మాన్ సింగ్ తండాలో మాణిక్యం మాస్టార్

- ఇంటర్నేషనల్ స్కూల్ తరహాలో విద్య బోధన
- పోలీసు ఉద్యోగం వదిలి ఉపాధ్యాయునిగా చేరి
- గిరిజన భాష నేర్చి... మూడు. భాషల్లో బోధన
- ఆడుతూ పాడుతూ వినూత్న రీతిలో విద్యాబోధన
- బడిలో వసతుల కల్పనకు సొంత ఖర్చు
- లైబ్రరీని మించిన తరగతి గది
- అస్తవ్యక్తంగా ఉన్న పాఠశాల నేడు అందంగా మలిచి
- క్లాసులో విద్యార్థులకు పుట్టినరోజు వేడుకలు
- సొంత ఖర్చులతో విహార యాత్రకు
- 5 మంది విద్యార్థులకు నవోదయ కోచింగ్
- విద్యార్థులకు షూస్, టై, బెల్ట్, నోట్ బుక్స్
- పేదరికం పోవాలంటే విద్యతోనే సాధ్యం

**వృత్తి పట్ల మమకారం చేసే పనిలో అంకితభావం సమాజాన్ని మార్చాలనే సంకల్పం , జవాబు దారి తనం.. కష్టపడి కాకుండా ఇష్టపడి పని చేస్తే దాని ప్రతిఫలం రెట్టింపు స్థాయిలో ఇస్తుంది. పేదరికం పోవాలంటే విద్య తోనే సాధ్యమని బలంగా నమ్మి ఉపాధ్యాయ వృత్తి మీద ఉన్న మమ కారంతో పోలీసు ఉద్యోగాన్ని వదిలి ఉపాధ్యాయునిగా చేరి మారుమూల గిరిజన తండాలో గిరిజన మట్టిబిడ్డ లను మాణిక్యాలుగా తయారు చేస్తున్నాడు మాణిక్యం మాస్టారు.**



### ఇంటర్నేషనల్ స్కూల్ ను తలపించే బోధన

పాఠశాల విద్యార్థులకు మాణిక్యం సారు పాఠ్యాంశ పుస్తకాలే కాకుండా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సొంతగా బుక్స్ , చాట్స్ , గణితం సులువుగా అర్థమయ్యేందుకు రకరకాల మెటీ రియల్ తో బోధిస్తున్నాడు.

### గిరిజన భాషను నేర్చి మూడు భాషల్లో బోధన

పాఠశాలలో గిరిజన విద్యార్థులు కావడంతో మాతృ భాషలో బోధన చేస్తే సులువుగా అర్థమవుతుందని ఆరు నెలలు శ్రమించి గిరిజన ( లంబాడి ) భాష నేర్చుకుని తెలుగు ఇంగ్లీష్ లంబాడి భాషలో బోధన చేస్తున్నాడు. పాఠశాలలో విద్యార్థుల పుట్టిన రోజులను తెలుసుకొని స్వయంగా కేకు ను కొని తెచ్చి తరగతి గదిలో విద్యార్థుల మధ్యన గ్రాండ్ గా సెలబ్రేషన్ చేస్తాడు.



**సీ హెచ్ రవి గౌడ్**
**కౌడిపల్లి అక్టోబర్ 23 ( సిరి న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన మాణిక్యం ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదివి మొదటగా పోలీస్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు పోలీస్ బెటాలియన్ లో మూడు సంవత్సరాలు పనిచేసి ఉపాధ్యాయ వృత్తి మీద ఉన్న ఇష్టం తో 2019 డీఎస్సీ రాసి (ఎస్ జి టి ) సెకండరీ గ్రేడ్ టీచర్ ఉద్యోగం సంపాదించి మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మాన్ సింగ్ తాండా లో ని ప్రాథమిక పాఠ శాలలో చేరాడు.

### అస్తవ్యసంగా పాఠశాల అరకోర విద్యార్థులు

ఉపాధ్యాయ వృత్తి మీద ఎంతో ఆసక్తిగా ఉద్యోగంలో చేరిన మాణిక్యం కు మాన్ సింగ్ తండాలో ఎలాంటి వసతులు లేని అరకొర విద్యార్థులు ఉన్న పాఠశాల కు చేరాడు మాణిక్యం ఏలాంటి ఆందో ళనకు గురికాకుండా తన బోధన ప్రారంభించాడు. తాండా పెద్దలు , సర్పంచ్ పంచాయతీ సెక్రటరీ తో చర్చించి పాఠశాలను అంచెలంచెలుగా తన సొంత ఖర్చుతో బాగుచేసి బోధన వినూత్న పద్దతిలో ప్రారం భించాడు. ఏడు గురు విద్యార్థులు ఉన్న పాఠశాల క్రమంగా 15 మంది కి చేరింది మాణిక్యం సారు బోధన చూసి పక్క తాండ విద్యార్థులు పాఠశాలలో చేరారు. విద్యార్థులకు షూస్ , టై , బెల్ట్ ,నోట్ బుక్స్, వాటర్ బాటిల్స్ అందించారు.

### లైబ్రరీ ని మించిన తరగతి గది

ఈ పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధనకు వీలుగా తరగతి గది. నిండా సొంత వ్యయంతో చార్ట్స్ ,బుక్స్, వివిధ వస్తువులతో మెటీరియల్ అలాగే తరగతి గదిలోనే కాకుండా విద్యార్థుల ఇంటికి లెటర్స్ తో కూడిన చాట్స్ ను తయారు చేసి విద్యార్థులకు అంద జేశాడు.





### మాణిక్యం సారు మా దగ్గరే ఉండాలి బి . మనోజ్ నాయక్ విద్యార్థి మాన్ సింగ్ తాండ

మా పాఠశాల ఉపాధ్యాయుడు మాణిక్యం సార్ ఎప్పటికీ మా దగ్గరే ఉండిపోవాలి ఎందుకంటే తండాలలో స్కూళ్లలో ఎవరు సరిగా పాఠాలు చెప్పరు అలాంటిది మాణిక్యం సార్ విద్యార్థులకు విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పాఠ శాలను సొంత ఖర్చులతో బాగు చేయించాడు ప్రైవేటుకు ధీటుగా మా తండా పాఠశాలను తయారు చేశాడు ఇలాంటి సారు దొరకడం కష్టం అందుకోసం ఈ సారు మా తండాలో. ఉండిపోవాలి..






### ఐదు మంది విద్యార్థులకు నవోదయ శిక్షణ, అల్పాహారం

పాఠశాలలో మంచిగా చదివే ఐదు మంది విద్యా ర్థులను తన సొంత వ్యయంతో నవోదయకు శిక్షణ ఇస్తూ బుక్స్ ను అందించాడు .విద్యార్థులకు అల్పాహా రాన్ని ఏర్పాటు చేసిక్రీడలు సాంస్కృతిక కార్యక్రమా లలో తర్ఫీదు ఇస్తున్నాడు. సొంతంగా పాఠశాల విద్యా ర్థులను విహారయాత్రకు హైదరాబాద్ తీసుకెళ్లాడు పాఠశాలకు రాని విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా తీసుకొస్తూ ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శంగా నిలుస్తున్నాడు ఈ మాణిక్యం మాస్టారు

### పేదరికం తొలగాలంటే విద్యతోనే సాధ్యం

పేదరికం పోవాలంటే అది కేవలం విద్యతోనే సాధ్యమని ఉపాధ్యాయుడు మాణిక్యం అన్నారు. తాను పని చేసే ఎక్కడైనా విద్యార్థులను ఉన్నత స్థానంలో చూడాలన్నదే తన ఆశయమని దేవుడిచ్చిన శక్తి మేరకు విద్యావంతులుగా చేయడమే లక్ష్యమని ప్రతి ఒక్కరూ అభివృద్ధి బాటలో నడిస్తే సమాజం మెరు గుపడుతుందని అన్నారు.







సిరి ఎఫెక్ట్

# ఆక్రమణకు గురైన ఫుట్ పాత్ తొలగింపు

- ప్రమాదాలను నివారించేందుకు తగు చర్యలు
- చర్యలు తీసుకున్న గుమ్మడిదల మున్సిపల్ శాఖ అధికారులు
- ఫుట్ పాత్ అక్రమణ ప్రచురించిన సిరి దినపత్రిక
- ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తు చేసింది సిరి దినపత్రిక

**గుమ్మడిదల, అక్టోబర్ 23 (సిరి న్యూస్):** జాతీయ ప్రధాన రహదారి 765 డి కి రెండు ప్రక్కల ఉన్న ఫుట్ పాత్ ను చిరు వ్యాపారులు ఆక్రమించడంతో ఫుట్ పాత్ పై నడవలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై జాతీయ రహదారి అథా రిటీ అధికారులతో పాటు మున్సిపల్ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకొని వాటిని తొలగించారు. గురువారం గుమ్మడిదల పురపాలక సం ఘం పరిధిలోని అన్నారం నుండి దోమడుగు గ్రా మం వరకు జాతీయ రహదారికి రెండు ప్రక్కల ఉన్న ఫుట్ పాత్ ను ఆక్రమించడంతో మున్సిపల్ శాఖ అధికారులు వాటిని తన సిబ్బందితో తొలగించారు. ఫుట్ పాత్ లను ఆక్రమించడం మూ లాన రోడ్డు వెంబడి ప్రయాణికులు పోవడం తో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున గతంలో వాటిని తొలగించి వేయాలని గుమ్మడిదల మున్సిపల్ శాఖ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కొందరికి నోటీసులు అందాయని మరికొందరికి నోటీసులు అందలేవని వాటిని తొలగించలేదు. జాతీయ రహదారి అథారి టీ అధికారి సరిత తో పాటు గుమ్మడిదల మున్సి పల్ కమిషనర్ దశరథ సిబ్బంది సహాయంతో జెసిబిలను పెట్టి వాటిని తొలగించారు. ఫుట్ పాత్ లను పూర్తిగా ఆక్రమించడం మూలాన వాహనదారులు రోడ్డుపైన కార్లను బైకులను నిలపడంతో జాతీయ రహదారి గుండా పోయే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడడంతో పాటు ప్రమాదాలు చోటు చేసుకోవడం జరిగిన సంద ర్భాలు ఉన్నాయి. ఈ విషయమై ఫుట్ పాత్ ఆక్రమించిన షాపుల యజమాన్యాలకు తొలగించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మున్సి పల్ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి అధికారి సరిత, మున్సి పల్ కమిషనర్ దశరథ, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రభాకర్, ఈవో సంగీత, రాములు, మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

### ప్రజలు ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముందే గుర్తించిన సిరి దినపత్రిక

జాతీయ ప్రధాన రహదారి అన్నారం నుండి గుమ్మడిదల వరకు నడిచే పాదాచారులకు ప్రమాదాలు గురి కావద్దని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ వినియోగంలో లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని సిరి దినపత్రికలో ఫుట్ పాత్ ఆక్రమణ పేరుతో అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. రోడ్ల వెంబడి వాహనాలు నిలపడం మూలాన నిత్యం జనంతో కిటకిటలాడే ప్రధాన రహదారి పై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు పోవడం జరిగింది. ఈ ఫుట్ పాత్ దుకాణాలను ఏర్పాటు చేసుకొని ప్రయాణికులు గ్రామస్తులు నడవడానికి వీలు లేకుండా చేసిన విషయం తెలిసిందే.

### రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు మున్సిపల్ కమిషనర్ దశరథ

ఫుట్ పాత్ ను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం మూలాన రోడ్ల పక్కన వాహనాలు నిలపడంతో జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు వాటిని తొలగిస్తున్నట్లు గుమ్మడిదల మున్సిపల్ శాఖ కమిషనర్ దశరథ తెలిపారు. ఈ విషయమై గతంలో రెండుసార్లు వారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ ఎవరు తొలగించకపోవడంతో నేషనల్ హైవే అథారిటీ అధికారుల సహకారంతో రోడ్ బౌండరీ ని గుర్తించి వాటిని తొలగించడం జరిగిందని తెలిపారు. చిన్నవాటిని వెంటనే తొలగించడం జరిగిందని ప్రతిష్టంగా ఏర్పాటు చేసుకున్న వారికి వెంటనే వాటిని తొలగించాలని ఆదేశాలు చేయడం జరిగిందని తెలిపారు.











# ఊరు బాగు కోసం పెద్ద కొడుకై మీ ముందుకు వస్తున్న

- సొంత డబ్బులతో వికలాంగులకు సైకిల్ పంపిణీ
- ఊరు బాగుండాలి ఊరు ప్రజలలో నేనుండాలి
- ప్రతి ఇంటికి హాస్పటల్ ఖర్చులకు ఆర్థిక సాయం
- ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా మీ కష్టాలు తీరుస్తా
- ఉగ్గు సాయికుమార్ యాదవ్



**అందోల్ అక్టోబర్ (23సిరిన్యూస్) :** అందోల్ మండల్ నేరడి గుంట గ్రామంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీలు ఇప్పటివరకు వికలాంగుల పించన్లు , వికలాంగులకు సైకిల్ పంపిణీ ఈ ప్రభుత్వాలు ఇప్పటివరకు చేయలేదు. తన సొంతగా నా ఊరు బాగుండాలి, ఆ ఊరిలో నేనుండాలి అనే ఉద్దేశంతో తన సొంత డబ్బులతో తన గ్రామం లో వృద్ధులకు సైకిళ్ళు పంపిణీ, హాస్పటల్ ఖర్చులకు కానీ, ప్రతి గడపలో ఎలాంటి ఆపద ఉన్న తెలుసుకొని వారికి ఒక పెద్ద కొడుకుగా వాళ్ళ బాధలు తీర్చుకుంటూ ముందుకెళ్తున్న యువ నాయకుడు ఒగ్గు సాయికుమార్ యాదవ్. ప్రభుత్వం చేయని పనులు తాను భుజాల మీద మోసుకొని నా గ్రామ ప్రజలు బాగుండాలనే ఉద్దేశంతోనే ఈ పని చేస్తున్నానని ఆయన అన్నారు. ఎలాగైనా స్థానిక సంస్థలలో ఇలాంటి నాయకుడు ఉంటే మాకు ఎలాంటి కష్టాలు రాకుండా చూస్తాడని గ్రామ ప్రజలు అంటున్నారు. బతుకమ్మ పండుగకు అక్క చెల్లెమ్మలకు చీరల పంపిణీ, దీపావళికి ఇంటింటికి టపాసులు పంపిణీ, చేసిన ఒగ్గు సాయికుమార్ యాదవ్ నిరుపేద కుటుంబాలకు ఒక పెద్ద కొడుకా వచ్చాడని వాళ్ళ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నాయకుడు మాకు కావాలని ప్రజలందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపించుకుంటామని గ్రామ ప్రజలు ఒగ్గు సాయికుమార్ యాదవ్ కి ప్రజలు పట్టం కడతామని ఆయనకు చెప్తున్నారు. ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకుడు చేయని పనులు తన సొంత డబ్బులతో ఊరు బాగు చేయాలని ఆలోచన వచ్చినందుకు మీకు రుణపడి ఉంటామని గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# రోడ్ల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలి

- మంత్రి దామోదర్ రాజనర్సింహా




**అందోల్ అక్టోబర్ 23 (సిరి న్యూస్) :** ఆందోల్ నియోజకవర్గం లోని జోగిపేట రోడ్లు నిర్మాణ మరమ్మత్తుల పనులు శరవేగంగా పూర్తి చేయాలని మంత్రి అన్నారు. గార్లపల్లి - అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై మంత్రి సమీక్ష. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి , మెదక్ జిల్లాల పంచాయత్ రాజ్ , ఆర్ అండ్ బి శాఖల ఇంజినీరింగ్ అధికారులతో సంగారెడ్డి లోని తన నివాసం లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సంగారెడ్డి, మెదక్ జిల్లాలలో విస్తరించి ఉన్న అందోల్ నియోజక వర్గ పరిధిలో పంచాయత్ రాజ్ శాఖ అద్వర్యం లో చేపట్టుతున్న రోడ్ల నిర్మాణ పనులు , ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుల పనులు శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు . అందోల్ నియోజక వర్గం లో పంచాయత్ రాజ్ శాఖ అద్వర్యం లో గ్రామీణ ఉపాధి హామీ పథకం లోచేస్తున్న రోడ్ల నిర్మాణ , మరమ్మత్తుల పనులు , కొత్తగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులు , వివిధ పాఠశాలలలో నిర్మిస్తున్న టాయిలెట్స్ బ్లాక్స్ ల నిర్మాణ పనులపై చర్చించారు. నియోజక వర్గం లో చేపట్టిన మండల కేంద్రాల నుండి గ్రామాలకు వెళ్లే కనెక్టింగ్ రోడ్స్ ల పనులు త్వరగా పూర్తి చేయాలనీ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం , సంగారెడ్డి జిల్లా రహదారుల & భవనాల శాఖ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు . ఈ సమీక్షలో గార్లపల్లి -అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై చర్చించారు . ఈ సమీక్షలో డిప్యూటీ ఇంజినీరింగ్ శాఖ అధికారులు ఎస్ ఈ జగదీశ్వర్ , ఈఈ నర్శిములు , డై ఈ ఈ ప్రభాకర్ , డిఈ కృష్ణ , ఇతర ఇంజనీరింగ్ అధికారులు , ఆర్ అండ్ బి, శాఖ అధికారులు. ఈ ఈ, నర్శిములు , డిఈ ,రవీందర్ లు పాల్గొన్నారు.



# బైక్ ను ఢీకొట్టిన లారీ

- ఘటన స్థలంలోనే ఇద్దరు మృత్యువాత

**సదాశివపేట. అక్టోబర్ 23. (సిరి న్యూస్) :** మహమ్మద్ పాషా, మహమ్మద్ యూసఫ్ స్నేహితులు ఇద్దరు కలిసి బైక్ పైన సదాశివపేట నుండి జహీరాబాద్ కు సొంత పని నిమిత్తం వెళుతుండగా మార్గ మధ్యలో పిఎస్ఎంఎల్ కాలనీ ముందర, పటేల్ వే బ్రిడ్జి సమీపంలో రాగానే అదే సమయంలో జహీరాబాద్ వైపుకు వెళుతున్న లారీ వెనుక నుండి అతివేగంతో అజాగ్రత్తగా నడిపిస్తూ మోటార్ సైకిల్ ను ఢీకొట్టడం జరిగింది. మోటార్ సైకిల్ నడిపిస్తున్న మహమ్మద్ పాషా, వెనకాల కూర్చున్న యూసఫ్ కు తీవ్రమైన గాయాలయి సంఘటన స్థలంలోనే ఇద్దరు మృతి చెందారు. మృతుని కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనదని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం తెలిపారు.

# రాష్ట్ర జట్టుకు నెక్సస్ విద్యార్థుల ఎంపిక




**నారాయణఖేడ్ అక్టోబర్ 23 (సిరి న్యూస్):** కోరుట్లలో ఇటీవల జరిగిన సబ్ జూనియర్ సాఫ్ట్ బేస్‌బాల్ క్రీడల్లో నారాయణఖేడ్ నెక్సస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారనీ పాఠశాల కరస్పాండెంట్ నరేష్ చారి తెలిపారు. బాలికల విభాగంలో అనన్య, నైనిక, కీర్తన, అక్షర బాలుర విభాగంలో హనోక్, ఆదిత్య రాష్ట్ర జట్టులో స్థానం దక్కించుకున్నారని అన్నారు. విద్యార్థుల విజయంపై పాఠశాల డైరెక్టర్ కిషన్, హెడ్‌మాస్టర్ నిర్మల, పి.ఇ.టి వంశీ, గీత, అధ్యాపక బృందం తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ విద్యార్థులు వచ్చే నెల జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నారని ఆయన తెలిపారు.



హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్ లో జైరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ ను కలిసిన సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న సేవాలాల్ రాథోడ్. జిల్లా డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు సమర్పించాను. దయచేసి నా దరఖాస్తును పరిశీలించి, మీ ఆశీర్వాదం నాపై ఉండాలని నాకు ఎల్లవేళలా మీ సహాయ సహకారాలు నాపై ఉంటాయని నమ్ముతున్నానన్నారు. మీ ప్రోత్సాహం నాకు ఎంతో ప్రేరణ కలిగిస్తుంది. మీ తోడు పాటు ఉంటే ఈ డిసిసి పదవి పొందుతానని ఆయన అన్నారు. మీ అనుకూల నిర్ణయం కోసం ఎదురు చూస్తూ నాపై దయ ఉంచాలని ఆయన కోరినట్లు తెలిపారు.

**నారాయణఖేడ్ (సిరి న్యూస్) :**



హైదరాబాద్ లోని పంజాగుట్ట నిమ్జ్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూన్న మాజీ ఎమ్మెల్సీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాములు నాయక్ ని పరామర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. మాజీ రాజ్యసభ సభ్యులు బి హనుమంతరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వారితో పాటు శివ రాథోడ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

**నారాయణఖేడ్ (సిరి న్యూస్) :**



- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- కార్మికుల సమస్యలపై సీఐటీయూ జిల్లా మహాసభల్లో 14 తీర్మానాలు
- కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ కార్మికులకు ఉరితాళ్ళు
- పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ నుండి సీఐటీయూ నూతన జిల్లా కమిటీ సభ్యులుగా శాంత కుమార్, సుధాకర్, రాజు

# కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ పోరాటాలు

**పటాన్ చెరు, అక్టోబర్ 23, (సిరి న్యూస్):**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం వచ్చిన లేబర్ కోడ్స్ కార్మికులకు ఉరితాళ్లుగా మారుతున్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ఆరోపించారు. గురువారం పటాన్ చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ లో జరిగిన సీఐటీయూ కార్యకర్తల సమావేశంలో మానిక్ మాట్లాడుతూ... కార్మిక పోరాటాల సారథి సీఐటీయూ సంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభలు అక్టోబర్ 19న సదాశివపేట పట్టణంలో విజయవంతంగా జరిగిన ఈ మహాసభల్లో జిల్లాలో కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ ప్రణాళికను రూపొందించు కోవడం జరిగిందన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాహసభలో 14 తీర్మానాలు చేసామని తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ కార్మికులకు ఉరితాళ్లుగా మారుతున్నాయని, కార్మికులకున్న చట్టాలను హక్కులను రద్దుచేసి లేబర్ కోడ్స్ గా మార్చి పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని మండి పడ్డారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో కనీస వేతనాలు గత 11 సంవత్సరాలుగా సవరించడం లేదని, ఈ కాలంలో 200 శాతం పైగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగి కార్మికుల బ్రతుకులపై తీవ్ర ప్రభావం పడుతుందని వాపోయారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసవేతనం రూ.26 వేలకు పెంచాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులకు 12 గంటలు పనిచేస్తూ చట్టపరమైన సౌకర్యాలు కల్పించకుండా ఓటి డబుల్ ఇవ్వకుండా యాజమాన్యాలు తీవ్ర శ్రమ దోపిడికి పాల్పడుతున్నాయని అన్నారు. సిగాచి ఘోర ప్రమాదం జరిగి నాలుగు నెలలు అవుతున్న బాధిత కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం అందలేదని మండిపడ్డారు. తక్షణమే ఒకే విడతలో మిగతా 75 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులపై పని ప్రదేశాల్లో జరుగుతున్న లైంగిక వేధింపులతో దినదిన గండంగా బతుకుతున్నారని, మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ నాయకులు రాజు, సుధాకర్, వెంకటేష్, మహేశ్వర్ రెడ్డి, చంద్రయ్య, శ్రీనివాస్, రోషన్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులపై నిర్మల, జగ్గారెడ్డి సమీక్ష



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 23 (సిరి న్యూస్) :** ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్, జూనియర్ కాలేజీ సంబంధించి పెండింగ్ పనులను టిజిఐసిసి చైర్మన్ నిర్మల, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పరిశీలించారు. హై స్కూల్, కళాశాల మధ్య కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 50 లక్షలు, కలశాల లో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం 50 లక్షలు, హై స్కూల్, కలశాల గ్రౌండ్ లో గ్రావెల్ కోసం 20 లక్షలు, హై స్కూల్ లో కొత్తగా నిర్మించిన బిల్డింగ్ పెయింటింగ్ కోసం 10 లక్షలు, హై స్కూల్, జూనియర్ కళాశాలలో పెండింగ్ పనుల కోసం మొత్తం 1 కోటి 30 లక్షల రూపాయల కోసం కలెక్టర్ కు వినతి పత్రం, ఆరు నెలల కిందట బాయ్స్ హై స్కూల్, జూనియర్ కళాశాల ను వేరు చేస్తూ ప్రహారీ గోడ నిర్మించాలనే ప్రతిపాదన వచ్చింది. అధికారులు ప్రహారీ గోడ, గేట్ నిర్మాణం, ఇతర పనుల కోసం 50 లక్ష లు ఖర్చు అవుతుందని తెలిపిన అధికారులు 50 లక్షల నిధుల కోసం కలెక్టర్ కు టీజీఐఐసి చైర్ పర్సన్ లెటర్ హెడ్ పై వినతి పత్రం ఇవ్వాలని సూచించారు. జూనియర్ కళాశాలలో సెకండ్ ఫ్లోర్ లో అదనపు తరగతి గదుల ఏర్పాటు, సేఫ్టీ వాల్ లు, సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ జగ్గారెడ్డిని కోరారు. అదనపు తరగతి గదులు, సేఫ్టీ వాల్, గ్రిల్స్ కోసం మరో 50 లక్షల నిధుల కు కలెక్టర్ కు లేఖ ఇవ్వాలని జగ్గారెడ్డి సూచించించారు. జూనియర్ కళాశాలలో నిరుపయోగంగా శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చి వేసేందుకు కలెక్టర్ కు సమాచారం అందించాలని సూచించిం చారు. కూల్చివేతలకు సంబంధించి ప్రొసీజర్ త్వరగా పూర్తి చేసి కూల్చివేత పనులు పూర్తి చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించించారు. జూనియర్ కళాశాల, హై స్కూల్ గ్రౌండ్, ప్లే గ్రౌండ్ లో వర్షం పడితే నీళ్ళు నిలుస్తున్నాయని విద్యార్థులు, ఉపాధ్యాయులు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గ్రావెల్ కోసం 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని, అందుకోసం కలెక్టర్ కు వినతి పత్రం అందించాలన్నారు. బాయ్స్ హై స్కూల్ లో మన ఊరు మన బడి కింద నిర్మించిన రెండు అంతస్తుల బిల్డింగ్ కు కలర్ లు వేయాలని ఉపాధ్యాయులు జగ్గారెడ్డి కి తెలియజేసారు. పెయింటింగ్ కోసం 10 లక్షల రూపాయల నిధుల కోసం లేఖ ఇవ్వాలన్నారు.

# స్కాలర్ షిప్, ఫీజురీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి



**నారాయణఖేడ్ అక్టోబర్ 23 (సిరి న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ రాజు డిమాండ్ చేశారు. గురువారం నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ చౌరస్తా వద్ద అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజు, "రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని విమర్శించారు. కేవలం ఎన్నికల సమయంలోనే విద్యార్థులు గుర్తొస్తున్నారు. డైవర్షన్ రాజకీయాలు ఆడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది. వెంటనే రూ.8,500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలి. లేనిపక్షంలో సీఎం, మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి శంకర్, విజయ్, రాకేష్, వికాస్, నవీన్, పందు తదితరులు పాల్గొన్నారు.





## కేంద్రాలు తెరిచారు..
# కొనుగోలు మరిచారు

- వెంటనే కొనుగోలు ప్రారంభించకపోతే రోడ్డు పై బైఠాయిస్తాం
- బీజేపీ నాయకులు

**నార్సింగి, అక్టోబర్ 23 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా, మండల, పట్టణ నాయకుల ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను బిజెపి నాయకులు గురువారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు అలసత్వం మరోసారి రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మళ్లీ నష్టాల మూట మిగలనుందని వాపోయారు. పేరుకు మాత్రమే ఆర్భాటంగా రిబ్బన్ కట్ చేసి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు కావస్తున్నా, కొనుగోలు మాత్రం ఇంకా చేపట్టడం లేదని, దీంతో కేంద్రాల వద్ద రైతులు కొన్ని రోజులుగా పడిగాపులు కాయల్సి వస్తుందని అన్నారు. అసలే శీతాకాల మని, మంచు వల్ల సరైన తేమ శాతం రావడం కష్టమని, ఇక తేమ శాతాన్ని సాకుగా చూపిస్తూ రైతులకు కొర్రీలు పెట్టడం సరికాదని, రైతుల పట్ల ప్రభుత్వానికి నిజంగానే ప్రేమ ఉంటే ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మరోవైపు వర్షాలు వస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేస్తున్న తరుణంలో అన్నదాతల్లో ఆందోళన నెల కొన్నదిని, ఒక వేళ వర్షాలు పడితే రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిత్వం మాత్రమే వహిస్తుందని గుర్తు చేశారు. వడ్లు కొనేది కేంద్ర ప్రభుత్వం అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తామే కొనుగోలు చేస్తున్నట్లు రైతులను మభ్య పెడుతుందని ఎద్దేవా చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వడ్లు కొనుగోలు ప్రారంభించాలని, లేని పక్షంలో రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు యెన్నం లింగారెడ్డి, మండల అధ్యక్షుడు హరిబాబు, బిజెపి మండల అధ్యక్షుడు శిర్న చంద్రశేఖర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కుమ్మరి నర్సింహులు, సీనియర్ నాయకుడు సత్యపాల్ రెడ్డి, కుమ్మరి లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యుడు దాయం నరేష్, పున్న రమేష్ రైతులు పాల్గొన్నారు.

## కిసాన్ కాపాస్ యాప్ గురించి అవగాహన

**కొల్చారం అక్టోబర్ 23( సిరి న్యూస్) :** పత్తి పండించిన రైతులు తమ యొక్క పత్తిని సీసీఐ కు మద్దతు ధరకు అమ్మాలంటే ముందుగా ప్రతి రైతు వ్యక్తిగతంగా "కపాస్ కిసాన్" అనే మొబైల్ యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని తమ యొక్క మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యి, స్లాట్ బుక్ చేసుకుని, స్లాట్ బుక్ అయిన తేదీకి మరియు మిల్లుకు పత్తిని తీసుకుని వెళ్లగలరు. స్లాట్ బుక్ చేసుకోకుండా వెళ్తే పత్తి కొనుగోలు చేయుటకు అవకాశం లేదు. పత్తి వేసిన రైతుల ఫోన్ నెంబర్ యాక్టివేషన్ లేనివారు ఫోన్ నెంబర్ అప్డేట్ చేసుకోవడం కోసం మీ సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల దగ్గరికి వెళ్లి చేయించుకోగలరు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి రోజా మరియు రైతులు పాల్గొన్నారు..



## రైతుల విషయంలో కాంగ్రెస్ విఫలం



- నాడు రాజులా బ్రతికిన రైతులు...
- నేడు దిక్కుతోచని స్థితిలో
- మాజీ జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి

**నార్సింగి, అక్టోబర్ 23 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్భాటం ఎక్కువ కార్యాచరణ తక్కువ అని తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి ఎద్దేవా చేసారు. గురువారం కృష్ణా రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలకు మభ్య పెట్టాలని అన్ని హంగు ఆర్భాటాల తో వరి కోతలకు ముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని విమర్శించారు. తమది ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని ప్రఘల్భాలు పలుకుతూ హడావిడిగా ఐకేపీ ఆధ్వర్యంలో అక్టోబర్ 8 న 6 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయడం మాత్రం మరిచిందని మండిపడ్డారు. వాతావరణం లో మార్పులు జరుగుతాయని, తుఫాన్ వచ్చే ప్రమాదం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల మధ్య రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వాపోయారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఆరబెట్టిన వారి ధాన్యం కల్లాలకే పరిమితమైందని అన్నారు. కొనుగోలు ప్రారంభం కాకపోతే చేసేదేమీ లేక రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకే ధాన్యాన్ని విక్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సన్న వడ్లకు ఐదు వందల బోనస్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు ఇవ్వలేదని, మళ్ళీ కొత్త పంట కాంటా కు వచ్చిందని అబద్ధాలతో రైతులకు మోసం చేసిందని అన్నారు. బోనస్ మాట అటుంచితే ఈ సారి ఇప్పటి వరకు కనీసం వడ్లు కూడా కొనే పరిస్థితి కనబడడం లేదని అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులు రాజులుగా బ్రతికారని, ఇప్పుడు అదే రైతులు పండించిన పంటను కొనే నాధుడు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. వడ్లు కొనుగోలు చేయకపోవడం పై తాను జిల్లా సరఫరా అధికారి తో మాట్లాడానని తెలిపారు. ఏది ఏమైనా గానీ రైతుల నుంచి ధాన్యం సేకరించడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని, స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సంభందిత అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని, రైతుల శ్రమను అన్యాక్రాంతం కాకుండా చూడాలని రైతుల తరపున తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు.

## వరి కొయ్య కాళ్లను తగలబెట్టొద్దు

- వరి కోత పై రైతులకు అవగాహన
- మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్



**కౌడిపల్లి అక్టోబర్ 23 (సిరి న్యూస్) :** రైతులు వరి మళ్లు కోసిన తర్వాత కొయ్య కాళ్ళ ను తగలబెట్టకుండా భూమిలో కలియ దున్నితే ఎరువు లాగా ఉపయోగపడు తుందని మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ సూచించారు.. మండల కేంద్రం మైన కౌడిపల్లి గ్రామంలో గురువారం రైతులకు వరిలో కొయ్య కాళ్లు కాల్చడం ,వరి కోత సమయంలో హార్వెస్టర్ నడిపేటప్పుడు తీసుకునే జాగ్రత్తల గురించి మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ రైతులకు సూచించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరికోతలో భాగంగా హార్వెస్టర్ నడిపేటప్పుడు ఆర్పిఎం 1920 కి పైన ఉండే విధంగా చూసుకోవాలి బీ2 గేర్ లో మాత్రమే హార్వెస్టర్ నడపాలని సూచించడం జరిగింది , వరిలో కొయ్య కాళ్లు కాల్చడం వల్ల జరిగే నష్టాలను గురించి వివరించడం జరిగింది కొయ్య కాళ్ళను తగలబెట్టకుండా భూమిలోనే కలియ దున్నడం వల్ల అది కూడా ఒక ఎరువుల ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏవో స్వప్న జాదవ్ , ఏఈవోలు సాహితీ స్రవంతి నరేందర్ పలువురు రైతులు పాల్గొన్నారు







# బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే జైలుకే

- రక్తహీనత, పోషకాహారలోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలి
- పోషక ఆహార నియమాలను తప్పకుండ పాటించాలి
- గర్భిణీ స్త్రీలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- పోషణ మాసం కార్యక్రమంలో సామూహిక శ్రీమంతాలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ అక్టోబర్ 23 (సిరిన్యూస్) :** బాల్యవివాహాలు జరిగితే పెళ్లి కొడుకును,కుటుంబ సభ్యులను,పెళ్లికి హాజరైన బంధుమిత్రులను,పెళ్లి జరిపించే పంతులుతో పాటు అంగన్వాడీ టీచర్,ఏఎన్ఎంను జైలుకు పంపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హుకుం జరిచేశారు. పోషన్ అభియాన్ జాతీయ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ్ మాసం కార్యక్రమాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంపూర్ణ ఆహారం,పిల్లలు ఆడుకునే బొమ్మలు, ప్రకృతిలో దొరికే ఆకుకూరలు, పిండి పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తహీనత, పోషణ లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుండి ప్రసవం అయిన తర్వాత వైద్య పరంగానే కాకుండా..పోషణ పరంగా కూడా ప్రభుత్వం శ్రద్ధ పెడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్లలో ప్రతిరోజు కోడిగుడ్లు పాలు ఇస్తున్నారని... వాటి ద్వారా కడుపులో ఉన్న బిడ్డలకు పోషకాహారం అందాలని.. తెల్లటి అన్నం మాత్రమే తినడం వల్ల రక్తము రాదని..ప్రతి మహిళ ప్రసవానికి బిడ్డకు.బిడ్డకు కనీసం మూడు సంవత్సరముల గ్యాప్ ఉండాలన్నారు. గర్భిణీలు,బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలోని పాలు గుడ్లు ఆహారం తీసుకోవాలన్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు, కిషోర బాలికలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోషణ మాసం నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో భాగంగా ఆరోగ్యజీవనానికి కావాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ.మహిళలు, గర్భిణీల శిశువుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రక్తహీనత పోషకాహార లోపంలేని జిల్లాగా తీర్చి దిద్దాలి రక్త హీనత లేకుండా చూడడంలో మరింత దృష్టి పెట్టాలని గర్భిణీలకు ఇస్తున్న ఆహారాన్ని వారు మాత్రమే తినాలని..ఇతరులు వినియోగం చేసుకోవద్దని.నిర్ణిత గడువు లోపు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్న చిన్న పిల్లలను చూసుకోవడంలో అంగన్వాడీ టీచర్లు బాధ్యతాయుతంగా ఉంటారనిఅందుకు వారిని అభినందించాలన్నారు.ప్రి ప్రైమరీ విద్య కి సంబందించి.. ఎలా భోదిస్తే పిల్లలకు సులభంగా అర్ధమవుతుందో... అలాగే అంగన్వాడీ టీచర్లు చెప్పాలన్నారు. పోషణ మాసంలో భాగంగా జరిగే కార్యక్రమల ద్వారా గర్భిణీలకు,శిశువులకి మంచి ఆరోగ్యం పట్ల అన్ని అంశాల మీద అవగాహన పెరగాలన్నారు.వ్యక్తి గత శుభ్రత, ఐరన్ టాబ్లెట్ లు వేసుకోవడం,ఫీడింగ్ విషయం లో జాగ్రత్తల మీద అందరికి అవగాహన ఉండాలన్నారు. గర్భిణి స్థాయి నుండి బిడ్డ కు 3 సంవత్సరాలు వచ్చే వరకు ఆ మహిళ ను జాగ్రత్త గా చూసుకుంటేనే వారి ఆరోగ్యనికి మంచి పునాది వేసినట్టు అవుతుందన్నారు.ఉత్తమ ప్రతిభకు ప్రశంసా పత్రాలు స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.బాల్య వివాహాలు నిలిపివేయాలంటూ బ్యానర్ను ఆవిష్కరించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, అడిషనల్ డిఆర్డిఓ,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని,విజయలక్ష్మి,ఎంసి హెచ్ డి .ఎం.ఈలు, విజయనిర్మల,జయలక్ష్మి, జిల్లాలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు,సిడిపివోలు, సూపర్వైజర్లు,పోషణ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.









# టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు

**మెదక్ రూరల్ అక్టోబర్ 23 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లాలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ టీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ వెలుగు పాఠశాలలో గురువారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆకస్మికంగా పర్యటించారు. పాఠశాల విద్యార్థుల అభ్యాస స్థాయి,వసతి సౌకర్యాలు, భోజన వసతులు,పరిశుభ్రత వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్య, శిక్షణ,భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈసందర్భంగా మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పాఠశాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విద్యార్థుల అభ్యాసంలో మరింత నాణ్యతను తీసుకురావడానికి టీచర్లు, వార్డెన్లు కలసి పని చేయాలని సూచించారు. విద్యార్థుల మానసిక అభివృద్ధికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా సమాన ప్రాధాన్యంతో నిర్వహించాలన్నారు. ఆయన మాట్లాడుతూ " పిల్లలు సమాజంలో ఉన్నత స్థానాలు సంపాదించాలంటే పాఠశాల వాతావరణం ప్రేరణాత్మకంగా ఉండాలి. విద్యార్థుల్లో మార్పు రావాలంటే మొదట ఉపాధ్యాయులలో మార్పు రావాలి.అందరూ నిబద్ధతతో, బాధ్యతతో పనిచేయాలి" అని అన్నారు.ఎమ్మెల్యే రోహిత్ రావు విద్యార్థుల డిసిప్లిన్, క్లాస్‌రూమ్ శుభ్రత, మెనూ క్వాలిటీ, హాస్టల్ సౌకర్యాలను కూడా తనిఖీ చేశారు. విద్యార్థుల అభిప్రాయాలను నేరుగా విన్న ఆయన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై పాఠశాల కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయి అధికారులు తరచుగా పర్యటించాలని,విద్యార్థుల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రగతికి తల్లిదండ్రులు, సిబ్బంది, అధికారులు కలిసి సహకరించాలన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు పర్యటనతో విద్యార్థులు ఉత్సాహంతో మునిగిపోయారు. ఎమ్మెల్యే స్వయంగా తమతో మాట్లాడటం, వారి అభ్యాసంపై ఆసక్తి చూపించడం వారికి ప్రేరణనిచ్చింది.పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది, అధికారులు ఈసందర్భంగా ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.



# అమరవీరులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



**చేగుంట అక్టోబర్ 23,సిరి న్యూస్) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం రాత్రి చేగుంట ఎస్ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు పోలీస్ అమర వీరుల మృతికి సంతాపంగా కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితులైన,తట్టుకొని ప్రజలకు రక్షణ కల్పించేది పోలీసులే అని, దీనిని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. అందుకే వారి సేవలు అమూల్యమని అన్నారు.ఈ కార్యక్రమం లో వడ్ల నవీన్ కుమార్,అయిత పరంజ్యోతి, కరణం గణేష్,ఎర్రం రవీందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## కార్తీకమాసం గురు పీఠంలో ప్రత్యేక పూజలు



**శివంపేట్ అక్టోబర్ 23 (సిరి న్యూస్) :** శివంపేట్ మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం లో కార్తీక గురువారం పురస్కరించుకొని శ్రీ గురు పీఠం లోని దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం శ్రీ షిరిడీ సాయి బాబా దేవాలయంలో నిత్యానుష్టాలు, అష్టోత్తర అర్చనలు, మధ్యాహ్నం హారతి తర్వాత శ్రీ గురు పీఠం చాటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగోని జిన్నారం శివ కుమార్ గౌడ్, శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ సమిష్టిగా అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. భక్త మహాశయులందరూ భారీ సంఖ్యలో పాల్గొని శ్రీ దత్తాత్రేయ స్వామి మరియు శ్రీ శిరిడి సాయిబాబా దేవతలను దర్శించి ఆశీస్సులు పొందడం జరిగింది.

# విద్యార్థులకు వ్యాస రచన, క్రీడాపోటీలు



**నార్సింగి, అక్టోబర్ 23 (సిరి న్యూస్) :** పోలీసుల అమరవీరుల త్యాగాలకు ప్రతీకగా ఏటా నిర్వహించే పోలీసు అమరవీరుల వారోత్సవాలలో మండలంలో స్థానిక ఎస్ఐ బీమరి సృజన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని శేరిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులతో ఎస్ఐ సృజన, సిబ్బంది ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల లోని 6 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణ పై వ్యాస రచన పోటీలతో పాటు కబడ్డీ, రన్నింగ్, వాలీ బాల్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం ఎస్ఐ సృజన విద్యార్థులకు పోలీస్ స్టేషన్, పోలీసుల విధులు, రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన హక్కులు, భారత న్యాయ సంహిత నూతన చట్టాల పై అవగాహన కల్పించారు. సమాజం లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రాణాలు సైతం పణంగా పెడతారని, శాంతి పరిరక్షణ, విధుల నిర్వహణ లో ఎందరో పోలీసులు తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. విద్యార్థులు చదువులపై శ్రద్ధ చూపాలని, క్రీడలలో చురుకుగా పాల్గొనాలని, చదువులతో పాటు దేహ ధారుఢ్యం కోసం పాటు పడాలని అన్నారు. చెడు వ్యసనాలకు లోను కావద్దని, మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలని సూచించారు. మన భవిష్యత్తు మన చేతిలోనే ఉందని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మిస్బాఉద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు జగన్నాథం, యాదగిరి, లింగం, రాజు, కన్వర్ కుమార్, వేణుగోపాల్, హెడ్ కానిస్టేబుల్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## నిల్వచేసిన పీడీఎస్ బియ్యంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**మెదక్ అక్టోబర్ (సిరిన్యూస్) :** మెదక్ మండలంలోని రాజ్‌పల్లి గ్రామ సరిహద్దులోని మాల్యాద్రి ఫార్మ్ హౌస్ లో అక్రమంగా నిల్వ చేయబడిన 22 పీడీఎస్ బియ్యం సంచులను టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న బియ్యం సంచులను మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించి,తదుపరి చర్యల కోసం కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా మెదక్ టాస్క్ ఫోర్స్ సీఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ,రవాణా లేదా విక్రయాలపై ఎవరైనా పాల్పడితే, వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడరాదని, ఇలాంటి ఘటనల గురించి ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సూచించారు.




వెల్దుర్తి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ యందు ముంబై వారు సెప్టెంబర్ నెలలో నిర్వహించిన, జాతీయ స్థాయి రంగోత్సవ సెలబ్రేషన్ ఆర్ట్ కాంపిటేషన్ యందు 18 గోల్డ్ మెడల్ సాధించిటం వెల్దుర్తి మండల జిల్లా పరిషత్ హై స్కూల్ కి గర్వ కారణమని స్కూల్ హెచ్ ఎం విక్రమ్ రెడ్డి తెలిపారు. అలాగే పది వెండి పథకాలు, పది కాంస్య పథకాలు సాధించారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు విక్రమ్ రెడ్డి, సాంబయ్యలు తెలియజేశారు. పథకాలు సాధించిన విద్యార్థులతో పాటు వీరిని తీర్చిదిద్దిన అధ్యాపకురాలు జయసుధను ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటస్వామి, నరసింహారెడ్డి,రాము, చార్లెస్, పద్మజ, శైలజ,నవనీత, అమూల్య ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వెల్దుర్తి (సిరి న్యూస్):**



# పోలీస్ స్టేషన్‌లో ఓ పెన్ హౌస్ కార్యక్రమం

- విద్యార్థులకు సైబర్ నేరాలు మత్తు పదార్థాల వలన కలిగే నష్టం వివరించిన

ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి

**పెద్ద శంకరంపేట అక్టోబర్ 23( సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో, విద్యార్థులలో పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు "ఓపెన్ హౌస్ కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు పేట ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత బాలల పాఠశాల, అలాగే ఎస్.టి. డాన్ బాస్కో స్కూల్ విద్యార్థులు తమ ఉపాధ్యాయ బృందాలతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లోని విభిన్న విభాగాలు (వర్టికల్స్), వాటి విధులు మరియు బాధ్యతలు, అలాగే పోలీస్ స్టేషన్ పనితీరు, రికార్డులు, రిజిస్టర్లు, ఎఫ్ఐఆర్ నమోదు విధానం వంటి అంశాలను వివరించారు. విద్యార్థులకు రోడ్డు భద్రత, సైబర్ సెక్యూరిటీ, మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, మరియు పౌరులుగా పాటించాల్సిన క్రమశిక్షణ, చట్టపరమైన అవగాహన వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.పోలీస్ వ్యవస్థ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది. విద్యార్థులు చిన్న వయస్సులోనే చట్టం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను తెలుసుకుంటే భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ప్రశ్నలు అడిగి పోలీస్ విధులపై ఆసక్తి చూపించారు.. విద్యార్థులు పోలీస్ స్టేషన్‌లోని విభాగాలను ప్రత్యక్షంగా సందర్శించి, పోలీస్ పనితీరు గురించి అవగాహన పొందారు.



# ఆరోగ్యం, సామరస్యాలలో ఆహారం కీలకం

- గీతంలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం
- పలు ఆహ్లాదకర పోటీలలో పాల్గొన్న విద్యార్థులు



**పటాన్ చెరు, అక్టోబర్ 23, (సిరి న్యూస్) :** ఆరోగ్యం, స్థిరత్వం, ప్రపంచ సామరస్యాన్ని ప్రోత్సహించడంలో ఆహారం యొక్క కీలక పాత్ర గురించి అవగాహన పెంచే లక్ష్యంతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం-2025ను ఘనంగా నిర్వహించారు. ప్రజలు, భూగోళాన్ని ఏకం చేసే ఆహారం యొక్క శక్తి ఇతివృత్తంగా ఈ కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని లైఫ్ సైన్సెస్ విభాగం ఏర్పాటు చేసింది. ఈ వేడుకల ప్రారంభోత్సవం లో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతాహర్ రెజా, లైఫ్ సైన్సెస్ విభాగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు, పోటీలలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, విలువైన అనుభవాన్ని పొందాలని విద్యార్థులను ప్రోత్సహించారు. జ్ఞానాన్ని పంచుకోవడం, సృజనాత్మకత, ఉత్సాహంగా సాగిన ఈ వేడుకలను, సమాచారం, వినోదంతో నిండిన కార్యకలాపాల మేలు కలయికగా రూపొందించారు. ఈ సందర్భంగా పోస్టర్ ప్రెజెంటేషన్, ఆహార కల్తీని గుర్తించే ప్రదర్శన, ఆహార శుద్ధి నమూనాలు, పోషకాహారంపై అవగాహన, వ్యర్థాల నుంచి వినియోగంలోకి, ఆహారం-నిజాలు, అపోహలు వంటి చైతన్యపరచే కార్యక్రమాలలో పాల్గొన్న వారికి ఆహార భద్రత, పోషకాహారం, స్థిరత్వంపై ఆచరణాత్మక, లోతైన అవగాహనను కల్పించాయి. వీటికి అదనంగా ఫుడోగ్రఫీ, గ్రాబ్ ఇట్, సెన్సరీ క్వెస్ట్, పుష్-అప్ పోటీ, హెడ్స్ అప్, క్రాస్ వర్డ్స్ వంటి సరదా కార్యక్రమాలు ఈ వేడుకలలో ఉత్సాహాన్ని పెంచడంతో పాటు శక్తివంతమైన స్ఫూర్తినిచ్చాయి. ఆయా పోటీల విజేతలకు ఉత్తేజకరమైన బహుమతులతో పాటు ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. లైఫ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ నిహారిక ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పలువురు విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

- రెండు లక్షల విలువగల ఎల్ఓసీ అందజేత
- మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు



**గుమ్మడిదల,అక్టోబర్ 23 (సిరి న్యూస్) :** పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు తెలిపారు. పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదల గ్రామానికి చెందిన వడ్డే మల్లేష్ కు ఆరోగ్య అవసరాల నిమిత్తం ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు ప్రభుత్వం నుండి రెండు లక్షల ఎల్ఓసిని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబాన్ని ఏదో ఒక పథకం రూపంలో సహాయ సహకారాలు అందిస్తూ ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందం చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయం ఒకటే అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలను ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం, విద్యుత్ వంటి పథకాల వల్ల ప్రజలు లబ్ధి పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పడమటి మహిపాల్ రెడ్డి, పడమటి చంద్రారెడ్డి, జగ్గారెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమర పోలీసుల త్యాగం చిరస్మరణీయం



- ఫ్లాగ్ డే వారోత్సవాల సందర్భంగా మెదక్ పట్టణంలో భారీ క్యాండిల్ ర్యాలీ

**మెదక్ అక్టోబర్ 23(సిరిన్యూస్) :** పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని వారి సేవలు ఎల్లప్పుడూ చిరస్మరణీయమని జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ అన్నారు. ఫ్లాగ్ డే వారోత్సవాల సందర్భంగా గురువారం జిల్లా వ్యాప్తంగా నివాళులు అర్పించారు. మెదక్ పట్టణంలో జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది మరియు పట్టణ యువత సమన్వయంతో భారీ సంఖ్యలో పాల్గొని క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై రాందాస్ చౌరస్తా వరకు కొనసాగింది. ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది చేతిలో క్యాండిల్ పట్టుకొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రస్తుత తెలంగాణ ప్రశాంత వాతావరణం, శాంతి భద్రతలు కలిగి ఉన్నాయంటే నాటి పోలీసు అమరవీరుల త్యాగ ఫలితమేనని వారి త్యాగాలను గుర్తు చేశారు. ర్యాలీ మొత్తం జోహార్ జోహార్ అమరవీరులకీ అంటూ నినాదాలతో సాగింది. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్, టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ , మెదక్ రూరల్ సీఐ జార్జ్ , ఆర్ఐ శైలేందర్ , ఎస్ఐలు సత్య నారాయణ, మల్లికార్జున్ , మరియు పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నిజాంపేట్ మండల కేంద్రంలో వారోత్సవాలు నిజాంపేట్ మండల కేంద్రంలో రామయంపేట సిఐ వెంకటరాజా గౌడ్,ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై హెల్మెట్ మరియు సీట్ బెల్టు ఉపయోగాలు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపరాదని స్పీడ్ లిమిట్ లో డ్రైవింగ్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట ఎస్సై రాజేష్ పోలీస్ సిబ్బంది స్థానిక ఆటో యూనియన్ నాయకులు ఆటో డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలి




- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 23 (సిరి న్యూస్) :** రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై నమోదు చేసిన 6ఏ కేసుల పురోగతి పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. విజిలెన్స్ బలోపేతం, ఆధారాలు సేకరణపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై పౌరస రఫరాల శాఖ నమోదు చేసిన 6ఏ కేసుల పురోగతి పై పౌరసరఫరాల శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, పోలీస్ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్, జిల్లా పౌరసర ఫరాల అధికారి డీసీఎస్ఓ, డీఎం సివిల్ సప్లై, పోలీసు అధికారులు, ఏసీటీఓ, సాంకేతిక సహాయకులు, డిప్యూటీ తహసీల్దార్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేసుల పరిశీలనలో వేగం తీసుకురా వాలని, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై పటిష్ట చర్యలు తీసుకో వాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేసారు. బియ్యం అక్రమ రవాణా వాహనాలను పట్టుకు న్నప్పుడు పోలీసు, రెవెన్యూ అధికారులు తప్పనిసరిగా వీడియో, ఫోటో ఆధారాలను సేకరించి, 6ఏ నివేదికకు జతపరిచి సమ ర్పించాలన్నారు. సాంకేతిక సహాయకులు నమూనాలను వాహనం నంబరు, స్వాధీనం తేదీతో ప్రత్యేక బ్యాగులో భద్రప రచాలి. విశ్లేషణ ప్రక్రియను ఫోటో, వీడియో కవరేజ్ చేయాలన్నారు, వాటిని నివేదికతో సమర్పించాలి. బియ్యం రవాణాకు సంబంధించిన బిల్లులను ఏసీటీఓ అధికారులు ఒక రోజులో గా పరిశీలించి, వాహన రాకపోకల మూలాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న అక్రమ రవాణా బియ్యంను ప్రతి 15 రోజులకు ఒకసారి పత్రికలలో ప్రకటన ఇచ్చి, బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని సూచించారు. కోర్టులలో ప్రభుత్వ ప్రయో జనాలను రక్షించేందుకు, డీసీఎస్ఓ ప్రభుత్వ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూ టర్లతో సమావేశమై సమన్వయంతో ముందుకు సాగాలి. ప్రభుత్వ ప్రయోజ నాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలి. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా నిల్వలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, డి ఎం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్, కమర్షియల్ టాక్స్ అధికారులు పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# సంగారెడ్డి జిల్లా పోలీసు హెల్త్ క్యాంప్ విజయవంతం

- **40 సంవత్సరాలు పైబడిన మొత్తం 1155 మందికి మెడికల్ సేవలు**
- **ఐఎంఏ రోటరీ క్లబ్, ఎన్ఎంజీ వైద్యులకు ప్రత్యేక అభినందనలు**
- **జిల్లా పోలీసుల సంక్షేమానికి మరిన్ని హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాం**
- **జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 23 (సిరి న్యూస్) :** సమగ్ర ఆరోగ్య శిబిరం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ నిత్యం ఏదో ఒకర కమైన విధులల్లో నిమగ్నమయ్యే పోలీసులకు సమయానికి భోజనం, విశ్రాంతి లేకపోవడం శారీరకమానసిక భారం వంటి సమస్యలు సిబ్బంది ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని, ఈ నేపథ్యంలో పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని జిల్లా పోలీసు శాఖ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆధ్వర్యంలో సమగ్ర ఆరోగ్య శిబిరంను నిర్వహించడం జరిగిందని అన్నారు. జిల్లా పోలీసుల సంక్షేమానికై జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ హెల్త్ క్యాంపు ద్వారా 40 సంవత్సరాల వయసు పైబడిన పోలీసులు, వారి కుటుంబ సభ్యులు మొత్తం 1155 మంది ఈ సమగ్ర ఆరోగ్య శిబిరం సేవలను వినియోగించు కోవడం జరిగిందని అన్నారు. ఈ క్యాంపు ద్వారా సిబ్బందికి ప్రత్యేక ఫైల్ మెయింటెన్ చేయడం జరుగుతుందని, జిల్లా పోలీసుల సంక్షేమానికై కట్టుబడి ఉన్నాం అని, మునుముందు కూడా ఇలాంటి హెల్త్ క్యాంపులను నిర్వహిస్తూ సిబ్బంది సంక్షేమానికి తోడ్పడటం జరుగుతుంది ఎస్పీ అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కొరకు శ్రమించే, పోలీసులకు సేవలందించ డానికి మెడికల్ డిపార్ట్మెంట్ ముందుంటుందని, పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి పూర్తి స్థాయి సేవలను అందించగలరాని, అలాంటి పోలీసుల ఆరోగ్యం రక్షణకు జిల్లా పోలీసు శాఖతో కలిసి మరిన్ని హెల్త్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంగారెడ్డి అధ్యక్షులు కె.కిరణ్ కుమార్ జనరల్ సెక్రెటరీ డా.ఆనంద్, ట్రెసరర్ డా.హరినాథ్, డా.రాజు గౌడ్, డా.శ్రీహరి, పోలీస్ డా.జ్యోతి, ఇతర వైద్యులు, అంబేద్కర్ కాలేజ్ నర్సింగ్ విద్యార్థులు జిల్లా పోలీసులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్,

# ఇన్స్ ఫైర్ అవార్డ్స్ ఎగ్జిబిషన్



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 23 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ 2025-26, ఇన్స్పయిర్ అవార్డ్స్ 2024-25ఎగ్జి బిషన్ నవంబర్ రెండో వారంలో సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు అన్ని యాజమాన్యాలు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల 6 నుండి 12 వ తరగతి ప్రధానోపాధ్యాయులకు నవంబర్ రెండో వారంలో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ 2025-26, ఇన్స్పయిర్ ప్రదర్శన 2024-25 నిర్వ హిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు తెలియజేయడం జరుగుతుంది. జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ 2025-26: ప్రధాన అంశము:-అభివృద్ధి చెందిన స్వయం సమృద్ధి భారతదేశం కొరకు శాస్త్ర సాంకేతిక రంగాలైన సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం (స్టెమ్) ఉప అంశాలు:-1. సుస్థిర వ్యవసాయం, 2.వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు ప్రత్యామ్నాయ మొక్కలు, 3.హరిత శక్తి, పున రుత్పాదక శక్తి, 4.అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు 5. వినోద భరితమైన గణిత నమూనాలు 6.ఆరోగ్యం, పరిశుభ్రత 7. నీటి సంరక్షణ, నిర్వహణ ఈ ప్రధానాంశ మునకు అనుగుణంగా ఏడు ఉప అంశాలలో నూతన ఆవిష్కరణలలో పాల్గొన వచ్చును. టీచర్ ప్రదర్శనల నందు నూతన ఆవిష్కరణలతో కూడిన భోదనా అభ్యాసనా సామాగ్రిని ప్రదర్శించవచ్చును. ట్రయినీ విద్యార్థులు కూడా నూతన ఆవి ష్కరణలతో కూడిన భోదనా అభ్యాసనా సామాగ్రిని ప్రదర్శించవచ్చును. ఒక రోజు సెమినార్ ప్రదర్శనలో విద్యార్థులకు రెండవ రోజు సాయంత్రం ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం అను అంశం తో సెమినార్ నిర్వహించబడుతుంది.

**జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ 2025-26**

ఒక్కొక్క ఉప అంశంలో జూనియర్ 6,7, 8 వ తరగతులు, సీనియర్ 9,10,11, 12 వ తరగతులు విభాగాలలో ప్రతి ఉప అంశానికి ఒకరు చొప్పున ఒక పాఠశాల నుండి అత్యధికంగా 14 ప్రాజెక్ట్ లలో పాల్గొనే అవకాశం ఉంది. కానీ ప్రతి పాఠశాల నుంచి గరిష్టంగా 5 ప్రాజెక్టులు మాత్రమే పాల్గొనాలి. అదేవిధంగా ఒక పాఠశాల నుంచి ఒక గైడ్ టీచర్ మాత్రమే పాల్గొనాలి. దీనిని అందరూ గమనించగలరు.

**జిల్లా స్థాయి ఇన్స్పయిర్ ప్రదర్శన 2024-25**

జిల్లా స్థాయి ఇన్స్పయిర్ ప్రదర్శన 2024-25 ను కూడా జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబి షన్ 2025-26తో పాటు నిర్వహించబడును. ఇన్స్పయిర్ 2024-25లో జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన 129 ప్రాజెక్ట్స్ మంది విద్యార్థులు ఇందులో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులకు స్వంత బ్యాంకు ఖాతాలలో ప్రదర్శన కోసం ఒక్కొక్కరికి రూ.10,000 డబ్బులు జమ కాబడినవి. కావున వారి యొక్క సంబంధిత స్కూల్ హెడ్మాస్టర్, గైడ్ టీచర్ శ్రద్ధ వహించి ప్రతి విద్యార్థి జిల్లా స్థాయి ఇన్స్పైర్ ప్రదర్శన 2024-25లో ఎంపికైన 129 ప్రాజెక్ట్స్ పాల్గొనే విధంగా చూడగలరు. ప్రతి ప్రదర్శ నకు ఒక విద్యార్థి, ఒక గైడ్ టీచర్ పాల్గొనవలెను. కావున అన్ని యాజమాన్య పాఠ శాలల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దీనికి అనుగు ణంగా సంసిద్ధం కావాలని జిల్లా విద్యాశాఖ సూచించనైంది. ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి పి.సిద్ధారెడ్డి, ఫోన్ 6302290235 ని సంప్రదించగలరని సంగారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# డాక్టర్ ఓంప్రకాష్‌కు సన్మానం



**నారాయణఖేడ్ అక్టోబర్ 23 (సిరి న్యూస్):** ఇటీవల డాక్టరేట్ పట్టా అందుకున్న డాక్టర్ డి. ఓంప్రకాష్‌ని గురువారం నారాయణఖేడ్ పట్టణంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ డిగ్గే బాబు మాట్లాడుతూ..డాక్టర్ ఓంప్రకాష్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండి పనిచేస్తున్నారు. అన్నదాన కార్యక్రమాలు, రక్తదానం, మానవ హక్కుల పరిరక్షణ, సేవా కార్యక్రమాలతో పాటు అన్ని రంగంలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. నారాయణఖేడ్‌లో సామా జిక సేవ అనగానే గుర్తుకొచ్చేది. ఓంప్రకాష్ అన్నారు. స్టేట్ సెక్రటరీ ఆనంద్, ఖైసా ర్, సురేష్ గౌడ్, పండరి, రాహుల్, నవీన్, రాకేష్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.





# విద్య, వైద్యంపై స్పెషల్ ఫోకస్

- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందించాలి
- నిరంతరం ఆకస్మిక తనిఖీలుంటాయి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్
- మెదక్ లో స్కూల్స్, హాస్పిటల్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**మెదక్ (ప్రతినిది:సిరి న్యూస్) :**తెలంగాణ లోని ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యం పై స్పెషల్ ఫోకస్ పెట్టిందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ తెలిపారు.గురువారం మెదక్ మండలంలోని లోని రాజపల్లి జడ్పిహెచ్ఎస్, మెదక్ లోని గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్, బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లతో పాటు ప్రభుత్వ హాస్పిటల్ ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, విద్యాబోధన చేసిన గురువులకు పేరు ప్రతిష్ట లు తీసుకురావాలని సూచించారు. సమాజంలో ఉన్న గొప్పగొప్ప వాళ్లంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనన్నారు. విద్యార్థులు మంచి మార్కులు, గ్రేడింగ్ తెచ్చుకొని జిల్లా కు మంచి పేరు తేవాలన్నారు. బంగారు భవిష్యత్ కు పునాది పాఠశాల స్థాయి యేనని, ఈ దశలో ఏలాంటి చెడు



వ్యసనాలకు లోనుకాకుండా చదువుపైనే దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వ హాస్పిటల్ లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.డాక్టర్లు, సిబ్బంది నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. స్కూల్స్ లో విద్యార్థులకు, హస్పిటల్ లో రోగులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు. ఇకపై స్కూల్స్, హాస్పిటల్ పై ఆకస్మిక తనిఖీలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయా స్కూల్స్ విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన పై ఆరా తీశారు.సమస్యలు ఏమైనా ఉన్నాయా అని



అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ హస్పిటల్ లో రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొజ్జ పవన్, దొంతి ముత్యం గౌడ్, అరవింద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్ లతో పాటు ఆయా పాఠశాలల టీచర్లు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఎన్నికలు ఏవైనా ఇక బిఆర్ఎస్ దే గెలుపు
- కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుకు రాష్ట్ర ప్రజలంతా వ్యతిరేకం
- అమలు చేయని హామీలిచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్
- జూబ్లీహిల్స్ ప్రజలంతా బీఆర్ఎస్ వైపే
- బిఆర్ఎస్ మెదక్ అసెంబ్లీ ఇంచార్జి కంటారెడ్డి తిరుపతి రెడ్డి



**మెదక్ అక్టోబర్ 23 (సిరిన్యూస్) :** జూబ్లీహిల్స్ ప్రజలంతా బిఆర్ఎస్ వైపే ఉన్నారని కాంగ్రెస్ వైఫల్యాలతోనే బిఆర్ఎస్ గెలుపు ఖాయం అయిందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతి రెడ్డి,కార్పొరేటర్ మందాటి శ్రీనివాసరావులతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయమైందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గంలోని క్లస్టర్ నెంబర్ 2 కళ్యాణ్ నగర్ నందు ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తరపు స్టిక్కర్లను వేశారు.ఈ సందర్భంగా కంటారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు రాష్ట్ర ప్రజలంతా వ్యతిరేకంగా ఉన్నారని,ఎన్నికలు ఏవైనా గెలిచేది బిఆర్ఎస్ అభ్యర్థులే అన్నారు.ఓటర్లంతా బిఆర్ఎస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని, భారీ మెజార్టీతో మాగంటి సునీత గోపీనాథ్ గెలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు మెదక్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**చేగుంట అక్టోబర్ 23,సిరి న్యూస్) :**చేగుంట మండల కేంద్రంలోని వడియారం పాస్నెట్ గ్రౌండ్ హై స్కూల్ పాఠశాల ఆవరణలో, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోమ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతం అయ్యింది.గ్రామస్తులు సాయికుమార్ గౌడ్ తెలిపారు, ఇందులో భాగంగా అన్ని రకాల అనారోగ్య సమస్యలకు, చికిత్సలు నిర్వహించి . ఇందులో భాగంగా కంటి, డెంటల్ థెరపీ, మసాజ్ థెరపి, ఆక్యుపంక్చర్, నేచురోపతి చికిత్సలను గ్రామస్థులకు మందులు ఉచితంగా అందజేశారు. అదేవిధంగా రోగులకు సలహాలు, సూచనలు అందజేశారు. గ్రామంలో 50 శాతం మగ,ఆడ వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ జయరాజు, డాక్టర్ అభిషేక్, డాక్టర్ భరత్, డాక్టర్ నందిని, డాక్టర్ మనోజ్, సంపత్,స్వామి, కుసుమ గ్రామస్తులు సాయికుమార్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.